# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

## సమస్య కాదు!

ఒక అద్దె ఇంట్లో, పై అంతస్తులోని వారు పార్టీ జరుపుకుంటూ, విపరీతమైన గొడవ చేస్తున్నారు. క్రింద అంతస్తులో అద్దెకు ఉన్న ఆసామికి కోపమొచ్చి ఒక దుంగతో పైకప్పును గట్టిగా కొట్టాడు. ఫలితం శూన్యం. తరువాత రోజు -

**క్రింద అద్దెకు ఉన్న ఆసామి** : నిన్న మా పైకప్పును కొట్టినపుడు వచ్చిన శబ్దము వినబడలేదా?

**పై అంతస్థులో అద్దెకున్న ఆసామి:** లేదండి! నిన్న మేము పార్టీ చేసుకుంటూ మేమే విపరీతమైన శబ్దములు చేసాము. మీరు చేసిన శబ్దములు మాకు వినపడలేదు. అవి మాకు ఏ రకమైన సమస్యను కలిగించలేదు. మీరు నిశ్చింతగా ఉండండి.

**క్రింద అద్దెకు ఉన్న ఆసామి** : ?!@#$

## పెద్ద వంట ఇంటికి సరిపడే అగ్గిపెట్టెలు.

**అబ్బాయి** : (దుకాణదారునితో) అయ్యా! ఈ డబ్బులు తీసికొని అగ్గిపెట్టె ఇవ్వరూ?

**దుకాణదారుడు:** అబ్బాయీ! మామూలు అగ్గిపెట్టె కావాలా? లేదా పెద్ద 'వంట ఇంటికి సరిపడే' అగ్గిపెట్టె కావాలా?

**అబ్బాయి** : మా వంట ఇల్లు చిన్నదే. 'పెద్ద వంట ఇంటికి' సరిపడే అగ్గిపెట్టె అవసరం లేదు. మామూలు అగ్గిపెట్టే ఇవ్వండి.

**దుకాణదారుడు:** ఏమిటీ? ☹!@#$

## హరి: ఓం.

ఒక క్రొత్త సభ్యుడు సత్సంగమునకు హాజరయ్యాడు. మొదట దైవారాధన, తరువాత విష్ణుసహస్రనామ పారాయణ, దైవలీలల్ని తెలియజేసే కథాపారాయణము, సంకీర్తనలు, భజనలు అయిన తరువాత చివర ప్రసాదము స్వీకరించడానికి సిద్ధపడుతూ

**భక్తులు** : హరి: ఓం.

క్రొత్త సభ్యుడు త్వరగా భోజనశాలవైపు పరుగిడి, కావలసిన ప్రసాదాన్ని సర్దుకోడానికి ఆతృతపడుతూ -

**క్రొత్త సభ్యుడు:** అయ్యా! నేను వెళ్ళేముందు కొంత ప్రసాదం తీసికోవచ్చా?

**భక్తుడు** : నిరభ్యంతరముగా తీసికెళ్ళవచ్చు. ఏమిటి మీరు తొందరలో ఉన్నారా?

**క్రొత్త సభ్యుడు:** లేదండి. కాని, నిమిషము క్రితము మీరంతా త్వరగా ఇళ్ళకు వెళ్ళమని (హరీ హోం!) చెప్పారు కదా! అందుకే తొందర పడుతున్నాను.

**భక్తులు** : ☹☺☺☹☹

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*